నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 16, ఫిబ్రవరి 2024 పేజీలు: 04



## నియోజకవర్గంలో

# నాశిరకమైన రోడ్లు..





అధికారుల అండదండలతో బడా కాంట్రాక్టర్..

బల్మూర్, లింగాలలో క్వాలిటీ కంట్రోల్ అధికారుల తనిఖీలు

- నాసిరకం కట్టడాలతో కల్వర్టులు..?
- నాణ్యత లేదని గ్రామస్తుల ఆరోపణలు..
- తూతూ మంత్రంగా ఉన్నత అధికారుల పర్యవేక్షణ?
- రోడ్డుకు ఇరువైపులా లోతైన గుంతలు..

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, ఫిబ్రవరి 15:**

అచ్చంపేట నియోజకవర్గంలోని ఓ బడ కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా బీటీ రోడ్లను నాణ్యత పరిమాణాలు లేకుండా ఎవరు చూస్తారులే అన్న విధంగా కోట్ల రూపాయలతో వెచ్చించిన రోడ్లను నామక మాత్రంగా రోడ్లు వేసి చేతులు దులుపుకుంటున్న వైనం.... అందుకు సంబంధిత క్వాలిటీ కంట్రోల్ అధికారులు నేను చెబితే ఏదైనా చేస్తారని అహతో కోట్ల రూపాయలతో వేసిన బీటీ రోడ్లు నెలలు తిరగకముందే గుంతలమయంగా మిగతా 2లో..





## మార్కెట్ యార్డుల్లో రైతులకు

# మధ్యాహ్న భోజనం

- ఔటాన్ ప్రకారం ధర చెల్లించాలి
- రైతులకు అన్ని విధాలా న్యాయం..
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి పోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 15:**

అచ్చంపేట నియోజకవర్గంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎవరు అదే చెప్పవద్దని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం అచ్చంపేట పట్టణంలోని మార్కెట్ యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల తెలంగాణకు జరిగిన అన్యాయం గురించి యావత్ రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పే బాధ్యతలో అసెంబ్లీ సమావేశాల కార్యక్రమంలో బిజీగా ఉండి అచ్చంపేటకి రాలేకపోయిన విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించలన్నారు. సమస్య జరిగిన వెంటనే ఉన్నతాధికారులను అలర్ట్ చేసి పల్లీ రైతులకు న్యాయం జరిగేలా అధికారులు చొరవ చూపాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసిన విషయాన్ని మర్చిపోవద్దంటూ రైతన్నలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ వివరించాడు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పై అరుణ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. రైతులు ఎవరు అదే చెప్పడం అని ప్రతి ఒక్కరికి వేరు శెనగ పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని మిగతా 2లో..

# దోమలు బాబోయ్..

- గ్రామాలాల్లో విపరీతమైన విషపు దోమలు
- దోమకాటుతో అనేక రకాల బీమారులు
- పలుమార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోని అధికారులు..

2లో..



# నియోజకవర్గంలో నాసిరకమైన రోడ్లు





(మొదటి పేజీ తరువాయి..)

దర్శనమిస్తున్నారు. ఉన్నతాధికారుల అండదండలతో కోట్ల రూపాయలు ప్రజా దుర్వినియోగం అవుతున్నాయని ఆయా మండలాల గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గురువారం అచ్చంపేట నియోజకవర్గం లోని కొండారెడ్డిపల్లి గేటు నుండి ఉప్పునుంతల రోడ్డు వరకు ప్యాచ్ వర్క్ చేపట్టడం జరిగిందని క్వాలిటీ కంట్రోల్ అధికారులు తెలిపారు. అదేవిధంగా బల్మూర్ మండలం నర్సాయిపల్లి గ్రామం నుండి 2.39 కి. మీ పొడవు బీటీ రోడ్డు పనులు పూర్తయిన వాటిని క్వాలిటీ కంట్రోల్ అధికారులు అక్కడక్కడ సర్వే నిర్వహించారు. లింగాల మండల పరిధిలోని కొత్తచెరువు తండా నుండి 2.55 కి. మీ పొడవు రోడ్డు పనులను స్వయంగా దగ్గరుండి పరిశీలించారు.

.....రోడ్ల పరిశీలన పనులపై క్వాలిటీ కంట్రోల్ అడిషనల్ చార్జ్ నల్గొండ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల అధికారి శ్రీనివాస్ వివరణ కోరగా..... ఇప్పటివరకు నియోజకవర్గంలో పలుచోట్ల నూతనంగా ఈ రోడ్లు పూర్తయిన పనులను క్షుణంగా పరిశీలించడం జరిగిందన్నారు. ఎక్కడెక్కడ నమూనాల కోసం రోడ్డులో నాణ్యత ఏ విధంగా ఉంది అన్నదానిపై ప్లాస్టిక్ కవర్లలో నమూనా కోసం ల్యాబ్ కు పంపిస్తామని తెలిపారు. అక్కడక్కడ కనిపెట్టు పన్నుల నాణ్యత పరిణామాలు తక్కువగా ఉండడం పట్ల అట్టి పనులు పూర్తి అయిన తర్వాత సంబంధిత కాంట్రాక్టర్కు పూర్తి బిల్లు చేస్తామని తెలిపారు. రెండు సంవత్సరాల వరకు ఇక్కడ నాణ్యత లోపించిన తిరిగి పూర్తి బాధ్యత కాంట్రాక్టర్ దేనని తెలిపారు. సంబంధిత ఆర్ అండ్ బి అధికారుల అండదండలతో కాంట్రాక్టర్ అహంతో రోడ్డు నాణ్యత లేకుండా ఇష్టానుసారంగా పనులు చేపడుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల క్వాలిటీ కంట్రోల్ అధికారి దీప్తి ఈఈ మురళి, నాగర్ కర్నూల్ జిల్లా అధికారులు జయలక్ష్మి, అచ్చంపేట ఫీల్డ్ జే ఈ లక్ష్మీపతి నాతోపాటు మరి కొంతమంది పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్లో రైతులకు మధ్యాహ్న భోజనం



(మొదటి పేజీ తరువాయి..)

భరోసా కల్పించాడు. సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలి కానీ దాడులు చేయడం వల్ల అచ్చంపేట ప్రాంతానికి చెడ్డ పేరు వస్తుందని రైతులకు చెప్పడం జరిగింది. అచ్చంపేటలో దాడుల సంస్కృతి కి చరమ గీతం పాడాలని అన్ని వర్గాల ప్రజలకి విజ్ఞప్తి చేశారు. గతంలో అచ్చంపేట ప్రాంత ప్రజలపై దాడులు చేసి, భయభ్రాంతులకు గురి చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఉచ్చులో పడొద్ద%శీ%టూ రైతన్నలకు సూచన సలహాలు ఎమ్మెల్యే ఇచ్చాడు. రైతుల ముసుగులో ఇలాంటి దాడులకు పాల్పడితే ఎంతటి వారి నైన కూడా వదిలి పెట్టబోమని తీవ్రంగా హెచ్చరించాడు. ఎవరైనా ఇలాంటి దాడులకు పూనుకుంటే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అచ్చంపేటలో భారీ గెలుపుని జీర్ణించు కోలేక ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్న కొన్ని అరాచక శక్తుల ఆట కట్టిస్తామని తీవ్రంగా ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దోమలు బాబోయ్..

**నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి15 పెద్దవంగర:**

మండలంలోని గ్రామాలలో దోమలు విపరీతంగా పెరిగాయి.దోమలు ఒక్కసారి కాటు వేస్తే చాలు అంతే ఆ కాటు వేసిన చోట అనేక మైన మంటలు,దురదలు, దద్దుర్లు వస్తున్నాయి అని పల్లెల్లో ప్రజలు బోరుమంటున్నారు.ఎన్ని సార్లు గ్రామ పంచాయితీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోతుందని,గ్రామాల్లో పెరిగిన విషపు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు అనేకంగా ఉన్నాయని, వీటి వల్ల మనుషులకే కాకుండా, జంతువులకు కూడా అనేక రకాల వ్యాధులు సంభవిస్తున్నాయి అని ప్రజలు వాపోతున్నారు.గ్రామాలలో సర్పంచుల పదవి కాలం ముగిసిన తర్వాత ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించగ,గ్రామాల పాలన ప్రత్యేక అధకారుల చేతికి రావడంతో గ్రామాల అభివృద్ధి పనులు నత్తడకన సాగుతున్నాయి.ఇక పారిశుధ్యం విషయానికి వస్తే పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అని పజలు మాట్లాడుకుంటారు.దోమల వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నామని,దోమ కాటు వల్ల కలిగే వ్యాధుల వల్ల ప్రాణాలు కోల్పోయే అవకాశం ఎక్కువగా ఉందని గ్రామాల్లోని ప్రజలు బయభ్రాంతులకు గురవుతున్నారు. దోమల వల్ల వ్యాపించే అతి ప్రమాద కరమైన రోగాలు డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్,చికెన్ గున్యా లాంటి ప్రమాదకరమైన వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని గ్రామాలలో దోమల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని, దోమలు కుట్టకుండా ఉండడానికి పల్లెల్లో నివసించే జనాలకు,జంతువులకు ఆరోగ్య కరమైన జీవితాలు ఉండాలనికి తక్షణమే స్పందించి గ్రామాల్లో దోమల నివారణకు పోగమందు లాంటివి,గ్రామాల్లో పరిశుభ్రత పరిరక్షణ లాంటి కార్యక్రమాలు పెంచాలని గ్రామాల్లోని ప్రజలు కోరుకుంటున్నారు.

### దోమలు బ్రతకనిస్తలేవు అధికారులు వెంటేనే స్పందించాలి..



**మా గ్రామంలో దోమలు అనేకంగా పెరుగుతున్నాయి.వాటి వల్ల అనేక రోగాలు సంభవించే అవకాశం ఉందని ఎన్ని సార్లు గ్రామ పంచాయితీ అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయింది.దోమలు కుట్టిన చోట విపరీతమైన దురదలు దద్దుర్లు వస్తున్నాయ్, ఇళ్లల్లో దోమలు కుట్టకుండా ఉండడానికి నానా విధాల పొగ మందులు,కరెంటుకు సంబంధించిన ద్రవ పదార్థాల మిషన్లు ఉపయోగిస్తాము దయచేసి ఇప్పటికైనా అధికారులు దోమల నివారణకు స్పందించాలని మేము కోరుకుంటున్నాము.**

## జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 15:**

బోనకల్లు మండలం చిరునోముల గ్రామంలో గురువారం నాడు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలన చేసి విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి వసతులు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 15 :**

డీ.సీ.సీ.బీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్ కుమార్తె వివాహం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వీ గార్డెన్స్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మి ర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్రావు, తిప్పన విజయసిం హారెడ్డి, ఎన్.బి.ఆర్ పౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట దామరచర్ల జడ్పీటీసీ అంగో తు లలిత హాతీరాం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబు నాయక్, మాడ్గులపల్లి మండల పార్టీ అద్యక్షులు పాలుట్ల బాబయ్య, పాక్స్ చైర్మన్ జెర్రిపోతుల రాములు గౌడ్, కర్ణే గోవింద్ రెడ్డి, మాలవత్ రవీందర్ నాయక్, పాల్గొన్నారు.









# కొమురవెల్లి మల్లన్నను దర్శించుకోవడం
# చాలా సంతోషంగా ఉంది

- మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు కొమురవెల్లి రైల్వే స్టేషన్ కు శంకుస్థాపన కార్యక్రమానికి రావడం అదృష్టంగా భావిస్తున్నానాన్ని, నేను నా ఇంటికి తిరిగి వచ్చినట్లు అనుభూతి పొందుతున్నాను. కొమురవెల్లిని సందర్శించడం చాలా సంతోషంగా ఉందాని, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన సికింద్రాబాద్లోని ఇంపీరియల్ గార్డెన్ లో బిజెపి బూత్ అధ్యక్షులు పై స్థాయి నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... దేశంలో జరుగుతున్న రైల్వేల ఆధునీకరణ కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని, దేశంలో తూర్పు-పడమర-ఉత్తర-దక్షిణం.. ఇలా అన్ని ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ పెరిగిందాని అన్నారు. ఆర్మీ రవాణా కూడా కీలక పాత్ర పోషిస్తోంది. దేశ ఆర్థికాభివృద్ధికి రైల్వేలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. మల్లన్న దర్శనానికి వచ్చే ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూర్చే విధంగా అన్ని అడ్వాన్స్ ఫీచర్లతో స్టేషన్‌ను త్వరగా నిర్మాణం జరగాలని ఆశిస్తున్నానాని, భారతదేశం కళలకు, సంస్కృతి, ఆధ్యాత్మికతకు కాణాచి, అయోధ్యలో రామ మందిర నిర్మాణం దేశంలోని ప్రతి ఒక్కరికీ గర్వకారణమాని, వసుధైవ కుటుంభం అనే గొప్ప సూక్తి ఇప్పుడు ప్రధాని మోదీ నాయకత్వంలో సరైన ఉదాహరణ,యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్ (యూఏఈ)లోని అబుదాబీలో నిర్మించిన ప్రప్రథమ హిందూ మందిరాన్ని ప్రారంభించుకోవడం గర్వకారణం. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధ సమయంలో భారతీయు లను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోదీ ప్రభుత్వానిది. మహాకాల్ ఉజ్జయిని సందర్శించడానికి మధ్యప్రదేశ్‌కు రావాలని నేను ప్రతి ఒక్కరినీ స్వాగతిస్తున్నానని, మధ్యప్రదేశ్ రాష్ట్రంలో డబుల్ ఇంజిన్‌తో ప్రభుత్వాన్ని నడుపుతున్నందుకు మేము గర్విస్తున్నామని తెలిపారు. శ్రీరాముడు చూపిన మార్గంలో మనమంతా ముందుకు నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మల్కాజ్‌గిరిలో బిజెపి జెండా ఎగురవేస్తాం

- బోర్డు సివిల్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ
- నియోజకవర్గంలో 68.45 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన రామకృష్ణ

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

రాబోయే లోక్ సభ ఎన్నికలలో మల్కాజ్ గిరి లోక్ సభ నియోజక వర్గంలో బిజెపి జెండా ఎగరెస్తామని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మెంబర్, రామకృష్ణ అన్నారు. గురువారం మల్కాజ్ గిరి పార్లమెంట్ లోని సికింద్రాబాద్ కంటోన్మెంట్ 6వ వార్డు కార్తిక్ ఎంక్లేవ్ లో 15 లక్షలతో బి.టీ రోడ్, 7వ వార్డు ఎస్బిఐ కాలనీ సిసి రోడ్ నిర్మాణానికి 33 లక్షలు, 7వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు 20 లక్షల 45 వేల రూపాయలతో అభివృద్ధి పనులకు, కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ జె. రామకృష్ణ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ కృషితో భారత్ విశ్వాగురువుగా మారిందని, ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ అనేక సంస్కరణలు, నూతన చట్టాలు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని, అన్ని రంగాల్లో దేశం ముందుకు వెళ్తుందని అన్నారు. అలాగే ఈసారి 400 ల సీట్లతో మళ్ళీ నరేంద్రమోడీ ప్రధానిగా బాధ్యతలు చేపడతారని, మల్కాజ్ గిరి లో కూడా భారీ మెజారిటీతో గెలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బానుకా మల్లికార్జున్, 6వ వార్డు అధ్యక్షులు అజయ్ గౌడ్, 7వ వార్డు అధ్యక్షుడు ప్రశాంత్, బానాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, అరవింద్, శ్యామ్, శ్రీధర్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.




# మాదిగల జోడో యాత్రను విజయవంతం చేయండి

- బిజెపి ప్రభుత్వానికి రామాలయం మీద ఉన్న ప్రేమ సబండ వర్గాలపై లేదు: డాక్టర్ పిడమర్తి రవి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కోసం, ఫిబ్రవరి 21 నుంచి మాదిగల జోడయాత్ర తొలి విడత ప్రారంభమవుతుందని, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఫిబ్రవరి 21న అమీర్ పేట్ హైదరాబాదులో మాదిగల జోడోయాత్ర ప్రారంభమై, ఫిబ్రవరి 29న వరంగల్ జిల్లాలో మొదటి విడత మాదిగల జోడోయాత్ర ముగింపు ఉంటుందాని అన్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, వర్గీకరణ బిల్లు పార్లమెంటులో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెటనందుకు తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని ఆనవాళ్లు లేకుండా చేయడం కోసం ప్రతి జిల్లాలో మాదిగలను ఐక్యం చేయడానికి, మాదిగల జోడోయాత్ర చేస్తున్నామని అన్నారు. బిజెపి ప్రభుత్వానికి రామాలయం మీద ఉన్న ప్రేమ సబండ వర్గాలపై లేదని అన్నారు. కింది కులాలకు ఉపయోగపడని ఎన్నో చట్టాలను పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేశారని, కానీ మూడు దశాబ్దాల మాదిగ ఉద్యమాన్ని మాదిగల కోరికను నీరుగారుస్తూ కమిటీలతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. “తెలంగాణ రాష్ట్రంలో మాదిగల పంతం- బిజెపి అంతం” అనే నినాదంతో ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ ఉప అధ్యక్షులు బూదాల బాబురావు, మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు గద్ద యాదయ్య, దళిత బహుజన సంఘం అధ్యక్షులు గజ్జల మల్లికార్జున్, మహా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నర్సింగ్ రావు, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ శక్తి అధ్యక్షులు సురేందర్, సన్నీ, తెలంగాణ దళిత దండు అధ్యక్షులు మొగులయ్య, మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు కరణ్, గోపాలకృష్ణ, బుర్ర సురేష్, యాదయ్య, గద్దల రమేష్, నక్క మహేష్, దేవరకొండ నరేష్, జోగు గణేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

- పార్టీలకు అతీతంగా హాజరై సేవాలాల్ మహారాజ్‌కి ఘనంగా నివాళులు అర్పించిన నేతలు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజు, సమాజ శ్రేయస్సు కోసం ఎంతో కృషి చేశారని, వారి పోరాట త్యాగం చిరస్మరణీయమని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బిజెపి కాంటెస్టేడ్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ నేత టి.ఎన్ శ్రీనివాస్ అన్నారు. గురువారం నాడు నియోజకవర్గంలోని 3వ వార్డు మడ్ ఫోర్డ్ బంజారా హాట్స్ లో, బంజారా యూత్ ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ జయంతి వేడుకలకు పార్టీలకు అతీతంగా హాజరై, సేవాలాల్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ గణేష్, టీ.ఎన్ శ్రీనివాసు లు మాట్లాడుతూ... బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కోసం, తను చూపించిన మార్గం ఆదర్శనీయమాని, సేవాలాల్ మహారాజును ఆదర్శంగా తీసుకొని, గిరిజన బిడ్డలు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, ఆ మహనీయుడి జయంతి సందర్భంగా, బంజారా సోదర సోదరీమణులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలునాయక్, మేఘా నాయక్, సోమ్లా నాయక్, నరేష్ నాయక్, గిరినాయక్, రవి నాయక్, అంబేద్కర్ హాట్స్ స్థానిక నేతలు అశోక్, వెంకట్ రాములు, సాయి దేవ్, మరియు స్థానిక బస్తి ప్రజలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్య కర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# అటవీ శాఖ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి

**అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ ఫిబ్రవరి 15**

ఈరోజు అచ్చంపేట పట్టణంలోని డివిజనల్ ఫారెస్ట్ ఆఫీస్ లో గిరిజనుల ఆరాధ్య దైవం, బంజారాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని పురస్కరించుకొని అటవీ శాఖ బంజారా ఉద్యోగులు ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా మహా బోగ్ పూజా కార్యక్రమం నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీ రోహిత్ గోపిడి , ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీ ఆదిత్య , అటవీ శాఖలో పనిచేస్తున్న బంజారా ఉద్యోగస్తులు భగ్న, రాంబాబు ,హన్మంతు నాయక్ మరియు గిరిజన సంఘ%శీ% అచ్చంపేట డివిజన్ అధ్యక్షులు లచ్చు నాయక్, కార్యదర్శి ధగ్న నాయక్ అలాగే ఎంప్లాయ్ తరుపు అధ్యక్షుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అటవీ శాఖ అధికారి అటవీ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు సేవాలాల్ చేసిన కృషిని గుర్తుచేసి , సేవాలాల్ మహారాజ్ గారి అడుగుజాడల్లో నడిచి భవిష్యత్తులో మంచి స్థానానికి ఎదిగి ఉద్యోగంలో ఎలాంటి ఆటంకాలు ఎదురవకుండా మీకు ఆశీర్వాదం ఉంటుంది అని తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరుపుకొని కోరారు.



## బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్

- సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్,ఉప్పల్ :**

చర్లపల్లి డివిజన్ పరిధిలో సద్గురు సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ ఆశయాలను గిరిజనులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సేవ మార్గంలో ప్రతి ఒక్క గిరిజనుడు నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు కెసిఆర్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల మనోభావాలను గుర్తించి ఆయా వర్గాలకు సముచిత స్థానం కల్పించిందని తెలిపారు అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సేవాలాల్ జయంతి వేడుకలను అధికారంగా నిర్వహించి బంజారాలను ఘనంగా గౌరవించుకున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రాజ్యసభ అభ్యర్థి వద్దిరాజు రవిచంద్రకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి మర్రి రాజశేఖర్ రెడ్డి..

**నేటి ఫోకస్ న్యూస్,ఉప్పల్ :**

తెలంగాణలో రాజ్యసభ ఎన్నికల హడావుడి మొదలయింది బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థి గా వద్దిరాజు రవిచంద్ర ను ఖరారు చేస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఈరోజు అసెంబ్లీలో నామినేషన్ సందర్భంగా వద్దిరాజు రవిచంద్రను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి మరియు మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పుట్ట పురుషోత్తం గంధం నాగేశ్వరరావు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.







## గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలలో
# సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**అచ్చంపేట (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ ఫిబ్రవరి 15:**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్స్ మరియు ఆశ్రమ పాఠశాలల్లో ఈరోజు శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ కళాశాల వసతి గృహమునందు అచ్చంపేట, గిరిజన సంక్షేమ వసతి గృహం మన్ననూర్



హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జె రాజేందర్ ఆశ్రమ పాఠశాల చెంచుగూడెం ప్రధానోపాధ్యాయులు మేకల లింగస్వామి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మదినం సందర్భంగా మహా బాగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. దీనితోపాటు విద్యార్థులకు సేవాలాల్ మహారాజ్ బంజారా జాతిని జాగృతి పరిచిన విషయాలను వారికి తెలియపరచడం జరిగినది ఈ కార్యక్రమంలో ఏం సురేందర్ ఏం రాంజీ నాయక్ ఎస్ రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగితంలో శివాజీ యూత్ సమావేశం

**ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 15రాయికోడ్ పి.మధుకర్ రెడ్డి**

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని సింగితం గ్రామములోని హనుమాన్ మందీర్ లో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అథితిగా జహీరాబాద్ అసంబ్లీ శివాజీ ఉత్సవా సమితి సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ యువకులందరు బాగా చదువుకొని ఉన్నతమైన స్థాయిలో ఉండాలని మరియు ,దేశం కోసం, దర్మం కోసం, సమాజ హితం కోసం పనిచేయాలన్నారు. తరువాత సింగితం శివాజీ యూత్ కమిటీని ప్రకటన చేయడం జరిగింది. సింగితం ఛత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు,రవికుమార్, ఉపాధ్యక్షులు . సుధీర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి . బస్వారాజ్, కార్యదర్శి . ప్రశాంత్, సహాయ కార్యదర్శి . మహేష్, కోశాధికారి . మనోజ్,సలహా దారులుగా శ్రీనివాస్, . అక్షయ్ పాటిల్,సభ్యులు శాంతప్ప, సుధాకర్, సుభాష్, వీరేశం, శేఖర్ శ్రీకాంత్, సాయినాథ్, ప్రతాప్ రెడ్డి,రాజు, మల్లేశం, యాదగిరి, పాండు, ప్రవీణ్, శంకర్, మహేష్, బస్వరాజ్, శివకుమార్,సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బంజార ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్

- ఇస్లావత్ శీను నాయక్ సేవాలాల్ ఉత్సాహ కమిటీ మెంబర్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతకు జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ బంజారాలకు హితబోధ చేసిన మహోన్నతమైన వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15 న అనంతపురం జిల్లా రాంజీ నాయక్ తండాలో సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మించారు బంజారాలు రాజుల కాలం నుండి బ్రిటిష్ కాలం వరకు వివిధ రాజ్యాలకు అవసరమైన సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారు ఆనాటి బ్రిటిష్ మరియు ముస్లిం మత పాలకుల వలన బంజారా జాతి అనేక ఇబ్బందులకు గురైంది ఈ క్రమంలో బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు అవతరించిన మహానుభావుడు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆయన 285 వ జయంతి సందర్భంగా సేవాలాల్ మహారాజు విగ్రహాన్ని ట్యాంక్ బండపై పెట్టాలని అదేవిధంగా వారి జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో పెట్టాలని సేవాలాల్ ఉత్సవ కమిటీ మెంబర్ ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వ్యవసాయ పనిముట్లు, నాగళ్లకు, ట్రాక్టర్, ఆవుకు పూజా కార్యక్రమం

**వేములపల్లి (నేటి ఫోకస్న్యూస్)-ఫిబ్రవరి 15:**

భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గావు పరిక్రమ అభియాన్ కార్యక్రమం లో భాగం గా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో రైతులు వ్యవసాయ పనిముట్లకు ఆవులకు పూజా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి హాజరై పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపు గావ్ పరిక్రమ అభియాన్ కార్యక్రమం లో భాగంగా వ్యవసాయ ఆధారిత పనిముట్లు అయినా ఆవుకు నాగళ్లకు పూజ చేయడం ద్వారా రైతుల ఆత్మ అభిమానం సిరిసంపదలు పెరుగుతాయి అలాగే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉండి పేద సన్న మధ్యకారి రైతులకు ఉపయోగపడేలా కిసాన్ సమ్మాన్ నిది, ఫసల్ బీమా, మద్దతు ధరలు అధిక శాతం కేటాయించింది. నరేంద్ర మోడీ ప్రభుత్వమే అన్ని వ్యవసాయ రైతులకు క్రెడిట్ కార్డులు వ్యవసాయ పనిముట్లకు గత పది సంవత్సరాల నుండి అధిక శాతం సబ్సిడీలను అందిస్తున్నది కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

